ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 21-2-2026 | పేజీలు: 16



# 7.5 క్వింటల్లా రాయితీ బి య్యం స్వాధీనం

**మహారాష్ట్ర తరలిస్తుండగా ఆ టతో సహా పట్టుబడ్డ నిందితు డు**

**ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**

**వన్ టౌన్ సిఐ బి సునీల్ కు మార్**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం అందజేసే రాయితీ బియ్యము వ్యాపారులు అక్ర మ మార్గంలో మహారాష్ట్రకు తరలిస్తుండగా పోలీసులు మాటువేసి పట్టుకున్నట్లు అది లాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేష న్ సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు ని ర్వహిస్తున్న సమయంలో కొలి పుర ప్రాంతంలో చిలుకూరి లక్ష్మీనగర్ కు చెందిన నిందితు డు షేక్ ఇమ్రాన్ అహ్మద్ అనే వ్యక్తి మహారాష్ట్ర కు చెందిన సాహూ అనే వ్యక్తికి 7.5 క్విం టాళ్ల ప్రభుత్వ రాయితీ బి య్యం తరలిస్తుండగా ని వన్టౌ న్ సిఐ బి సునీల్ కుమార్ తె లిపారు. ప్రభుత్వ రాయితీ బియ్యం తరలిస్తున్న కేసు నం దు ఆటో స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరి గిందని తెలిపారు.




## మండలంలో అసాంఘిక కార్య కలాపాలను

# పూర్తిగా రూపు మాపాలి

- మహిళా పోలీసు సిబ్బందికి ప్ర త్యేకంగా విశ్రాంతి గది ప్రా రంభం
- ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిశీలన
- రిబ్బన్ కట్ చేసి నూతన గది ని ప్రారంభించిన మహిళా కా నిస్టేబుళ్లు
- సిసిటివి కెమెరాల ఏర్పాటు దిశగా కృషి చేయాలి
- ప్రజా సమస్యలను విపిఓ ద్వారా పరిష్కరించాలి
- గంజాయి, గుడుంబా, రాయి తీ బియ్యం, పశువుల అక్రమ రవాణా పై దృష్టి సారించాలి
- గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని పూర్తిగా అమలు చేయాలి
- రికార్డుల నవీకరణ ఎప్పటిక ప్పుడు జరగాలని సూచన
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

10 లో



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 21, (ప్రజా జ్యోతి)**

జిల్లాలో మహిళల భద్రత, ర క్షణ చర్యలు పటిష్టంగా నిర్వ హిస్తున్నట్లు, జిల్లా పోలీసు యంత్రాంగం మహిళల రక్షణ కు మొదటి ప్రాధాన్యతను కే టాయిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ఈరోజు ఆదిలాబా ద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో మహిళా పోలీ సు సిబ్బంది నిత్యవసర అవసరాల నిమి త్తం ప్రత్యేకం గా నూతన గది ని జిల్లా ఎస్పీ శాస్త్రోక్తంగా,



## బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

**మంచిర్యాల, 20, ఫిబ్రవరి( ప్రజా జ్యోతి):** బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజాపాలకుడు, బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ, ప్రజల కోసం జీవించిన మహానీయుడు, ప్రజాపాలకుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. ఆయన చరిత్రను వెలికి తీసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ స్ఫూర్తితోనే బహుజన్ సమాజ్ పార్టీ బహుజనుల హక్కుల కోసం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ఆదిలాబాద్ జోన్ ఇంచార్జి కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా ఇంచార్జిలు దాగం శ్రీనివాస్, నాగుల



కిరణ్ బాబు హాజరయ్యారు. అలాగే మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్, బాంసేఫ్ కన్వీనర్ శెట్టి శంకరయ్య, కో-కన్వీనర్ పేర్కా మహేందర్, కంటెస్టెడ్ కార్పొరేటర్ శెట్టి ప్రవళిక, సిరికొండ బోస్ పాల్గొన్నారు. జిల్లా నాయకులు మడిశెట్టి రాములు, కుమ్మరి కృష్ణ చైతన్య, నాగరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గురుకుల పాఠశాలలలో నెలకొన్న సమస్యల పరిష్కారం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాణి మండలం చింతపల్లి గ్రామంలో గల గిరిజన సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల కళాశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, త్రాగునీరు, పరిసరాల పరిశుభ్రత అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. వేసవికాలం సమీపిస్తున్నందున నీటి సమస్య లేకుండా నీటి లభ్యత ఉన్న ప్రాంతంలో బోర్ వెల్ ఏర్పాటు చేసే దిశగా గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వంట సమయంలో సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని తెలిపారు. డార్మెటరీ గదిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, డ్రైనేజీ వ్యవస్థ పకడ్బందీగా నిర్వహించాలని, మూత్రశాలలకు తలుపులు ఏర్పాటు చేయాలని, మురుగు కాలువల నిర్మాణాలకు అంచనా ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. విధుల పట్ల సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసి మరోసారి ఆలస్యం కాకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులను మార్చాలని విద్యార్థులు కోరగా ప్రిన్సిపాల్ ను వెంటనే ఇతర ప్రాంతానికి డిప్యూటేషన్ పై పంపించి సీనియర్ ఉపాధ్యాయురాలు రమ్య కు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బాధ్యతలను అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యా బోధన తీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని తెలిపారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లకు టీఎన్జీవో జిల్లా శాఖ ఘన సన్మానం

**మంచిర్యాల, 20,ఫిబ్రవరి (ప్రజాజ్యోతి ):** తెలంగాణ నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ సంఘం (టి ఎన్ జి ఒ ) మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తొలి కార్పొరేటర్లుగా ఎన్నికైన రాచకొండ గోపాల్ రావు , సుదమల్ల హరికృష్ణ లను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం కార్పొరేటర్లతో జరిగిన చర్చల్లో, ఉద్యోగులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించాలని జిల్లా అధ్యక్షులు శ్రీహరి కోరారు. కార్పొరేటర్లు మాట్లాడుతూ, కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని, ఇందుకు ఉద్యోగుల సహకారం అవసరమని తెలిపారు. ఉద్యోగులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా శాఖ తరపున కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు,



కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి అంజయ్య, కేజియా రాణి, పద్మలత, నరేందర్, శ్రీధర్ రాజు; సంయుక్త కార్యదర్శులు సునీత, ప్రభు, సురేందర్, రోశయ్య; ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రావణ్, పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్, స్పోర్ట్స్ సెక్రటరీ అనురాగ్;మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్ ప్రశాంత్; లక్షటిపేట యూనిట్ అధ్యక్షులు గొల్ల శ్రీనివాస్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్, మందమర్రి యూనిట్ అధ్యక్షులు సుమన్, చెన్నూరు యూనిట్ అధ్యక్షులు అభిషేక్, కన్నెపల్లి యూనిట్ అధ్యక్షులు పద్మనాభం; జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మజ, రాజేందర్, కుమార్, మోసిన్, ప్రణవా, నందు, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ముగిసిన కబడ్డీ సమరం

దండేపల్లి, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి): ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం చింతపల్లిలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంటు శుక్రవారం రాత్రి ఘనంగా ముగిసింది. స్థానిక యువత ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు (18, 19 తేదీల్లో) జరిగిన ఈ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి వచ్చిన జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన బజరంగ్ మహేష్ టీం ప్రథమ బహుమతిని కైవసం చేసుకుని రూ. 20,000 నగదును అందుకుంది. లింగాల రాజన్న చింతపల్లి టీం ద్వితీయ స్థానంలో నిలిచి రూ. 10,000 గెలుచుకోగా, మహావీర్ టీం తృతీయ స్థానంతో రూ. 5,000 సొంతం చేసుకుంది. ఎస్ఐ ముగింపు వేడుకలకు హాజరైన దండేపల్లి ఎస్ఐ తహిసినొద్దీన్ విజేతలకు నగదు బహుమతులతో పాటు షీల్డ్, మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నీలు నిర్వహించడం వల్ల క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, నాయకులు గొర్ల మధుకర్, గడ్డం మధుకర్, మల్యాల శ్రీనివాస్, చుంచు చందు, పేరం జనార్ధన్, ఆకుల రమేష్, అక్కల రాజన్న, గోపు రవి, గొర్ల శేఖర్, దయ్యాల వెంకటేష్, అక్కల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పోరాడిన యువ నాయకుడి పరిస్థితి ఇప్పుడు ఏమిటి?

**జైపూర్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి:** జైపూర్ మండల రాజకీయాల్లో ఓ యువ నాయకుడి పరిస్థితి ప్రస్తుతం హాట్ టాపిక్గా మారింది. ఒకప్పుడు పార్టీ కోసం ముందుండి పోరాడిన ఈ నాయకుడు ఇప్పుడు ఎందుకు మౌనంగా మారాడు? అతని ఎదుగుదల ఎందుకు ఆగిపోయింది? అనే ప్రశ్నలు కార్యకర్తల్లో చర్చకు దారితీస్తున్నాయి. మండల రాజకీయాల్లో ఓ వ్యక్తి పూర్తిస్థాయిలో లీడర్గా ఎదగడానికి కారణం ఆ యువ నాయకుడేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గ్రామాల వారీగా తిరిగి పార్టీ బలోపేతానికి కృషి చేసింది అతడే. ప్రత్యర్థి పార్టీని ఎదిరిస్తూ కేసుల పాలైనా వెనక్కి తగ్గలేదు. ఎలాంటి ఒత్తిడులు వచ్చినా వెను తిరగకుండా తన పార్టీ కోసం పోరాడి స్థానికంగా బలమైన వాతావరణం సృష్టించాడు. అప్పట్లో అతని పేరు వినిపిస్తే మండలం మొత్తం మార్మోగేది. సమావేశాలు, నిరసనలు, కార్యక్రమాలు అన్నింటిలోనూ అతని చురుకుదనం కనిపించేది. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన నాయకుడిగా గుర్తింపు పొందాడు.

# కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**రామడుగు లక్ష్మణ్, సిపిఐ జిల్లా కార్యదర్శి**



**మంచిర్యాల, 20,ఫిబ్రవరి (ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాలు మానుకోవాలని సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ శుక్రవారం డిమాండ్ చేశారు. స్వర్గీయ కాక వెంకటస్వామి పేరు ప్రతిష్టలను అబాస్పాలు చేస్తూ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఆయన మనవడు ఎంపీ గడ్డం వంశీకృష్ణ దౌర్జన్యాలు, అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఇలాగే కొనసాగితే ప్రజాక్షేత్రంలో చరిత్రహీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నికలు పారదర్శకంగా జరగేలా మంత్రి ప్రజాతీర్పును గౌరవించాలని కోరారు. ఈ నెల 11వ న క్యాతనపల్లి మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో సిపిఐ,బిఆర్ఎస్ కూటమి 22 స్థానాల్లో పోటీ చేసి 14 స్థానాల్లో ఘన విజయం సాధించిందన్నారు. ప్రజలు అత్యధిక మెజార్టీతో కూటమికి మద్దతు ఇచ్చినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాలు గెలిచి దొడ్డిదారిన చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు కుట్రలు చేయడం సిగ్గుచేటని ఆక్షేపించారు. కూటమికి స్పష్టమైన మెజార్టీ ఉన్నా అధికార అహంకారంతో పోలీసులు, అధికారులతో కుమ్మక్కై చైర్మన్,వైస్‌చైర్మన్ ఎన్నికలు జరగకుండా సమావేశాన్ని రెండుసార్లు వాయిదా వేయించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం "వాస్ బ్రేక్" పేరిట కాంగ్రెస్ కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేసి గందరగోళం సృష్టించారని, రెబల్ అభ్యర్థిగా గెలిచిన గుర్రం శ్రీనివాస్‌ను ప్రేరేపించి హౌస్‌లో గొడవలకు దారితీశారని ఆరోపించారు. సిపిఐ నుంచి ఎస్టీ వర్గానికి చెందిన 8వ వార్డు కౌన్సిలర్ మునిపై నిండు సభలోనే దాడి, బెదిరింపులు జరిగాయని, టీఆర్ఎస్,సిపిఐ కౌన్సిలర్లపై దాడులు జరుగుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనార్హమన్నారు. 17వ తేదీన జరిగిన సంఘటనల సీసీ ఫుటేజీను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రజల ముందుంచాలని, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ డిమాండ్ చేసింది.




# పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం నూతన అధ్యక్షుడిగా శివలింగు

**జన్నారం,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి):** జన్నారం మండల పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం నూతన అధ్యక్షుడిగా మండలంలోని తొమ్మిది గుడిసెల పల్లె గ్రామానికి చెందిన కానగంటి శివలింగు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని పైడిపెల్లి గార్డెన్ లో పురగిరి క్షత్రియ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పురగిరి క్షత్రియ (పెరిక)సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎంబడి సత్యం, అధ్యక్షులుగా కానగంటి శివలింగు, ప్రధాన కార్యదర్శిగా గూడ అశోక్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ మంచిర్యాల జిల్లా కమిటీ అధ్యక్షులు బొడ్డు శంకర్, ప్రధాన కార్యదర్శి చుంచు రాజకిరణ్, బొడ్డు తిరుపతి, సంగా మనయ్య, చెల్లా విశ్వం, పయ్యావుల ముని ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అందరి సహకారంతో సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.గౌరవ అధ్యక్షులు ఎంబడి సత్యం మాట్లాడుతూ సంఘ పరంపరలను కాపాడుతూ కొత్త కమిటీ సమర్థవంతంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి గూడ అశోక్ సంఘ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తామని తెలిపారు. సంఘ భవన నిర్మాణం కోసం గుంటన్నర భూమి విరాళంగా ఇస్తున్న నూతన అధ్యక్షుడు కానగంటి శివలింగు ను పురగిరి క్షత్రియ సంఘం కులస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల పురగిరి క్షత్రియ (పెరిక) సంఘానికి చెందిన ప్రజాప్రతినిధులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు , పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# "నా ఓటుకు విలువేది?" -- క్యాతనపల్లిలో ఓటర్ల ఆవేదన

**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల అనంతరం స్థానిక రాజకీయ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారింది. ఎన్నికల సమయంలో ఉత్సాహంగా ఓటు వేసిన ఓటర్లు ఇప్పుడు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. "నా ఓటుకు విలువేది?" అంటూ ఒక ఓటరు చేసిన వ్యాఖ్య ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ప్రజాస్వామ్యంలో అత్యంత పవిత్రమైన ఓటు హక్కు విలువ కోల్పోతుందనే భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఇరు పార్టీల మధ్య నలిగిపోతున్న ప్రజాభిప్రాయం ఎన్నికల ముందు అభ్యర్థులు ఇంటింటికి తిరిగి అభివృద్ధి హామీలు ఇచ్చి మద్దతు కోరగా, ఫలితాల తర్వాత మాత్రం రాజకీయ లెక్కలు, పదవుల కసరత్తులు ప్రధానంగా మారాయని ఓటర్లు అంటున్నారు. ఇరు ప్రధాన పార్టీల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుండగా, అసలు ప్రజా సమస్యలు పక్కన పడుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఓటర్లు తమ




అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించినప్పటికీ, ఆ తీర్పును గౌరవించకుండా అధికార పార్టీ వ్యవహరిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులకు పూర్తి అవకాశాలు ఇవ్వకుండా రాజకీయ ఒత్తిళ్లు తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**"ఓటు వేసిన తర్వాత మా పాత్ర ముగిసిపోతుందా?"**

ఎన్నికల రోజున మాత్రమే మా విలువ ఉందా? తరువాత మా అభిప్రాయం పట్టించుకోరా? ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఓటు వేస్తే, రాజకీయ పార్టీల మధ్య పోరాటంలో ఆ ఆశలు తుంచిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు వంటి అంశాలు పరిష్కారం కావాల్సి ఉండగా, రాజకీయ వివాదాలే ప్రధానాంశాలుగా మారడం ప్రజల్లో నిరాశ కలిగిస్తోంది.

# గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు



**ఫిబ్రవరి 20, సిర్పూర్(టి) నియోజక వర్గం. ప్రజా జ్యోతి:**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని పెంచికల్ పేట్ మండలం గుంట్లపేట గ్రామంలో యువత ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో గుంట్లపేట జట్టు విజయం సాధించగా, బెజ్జూర్ మండలం తలాయి జట్టు రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప విజేత లకు అదేవిధంగా రన్నర్ జట్లకు బహుమతులు అందజేశారు.... ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు యువత క్రీడల్లో ముందుకు రావడం ద్వారా శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని అన్నారు. స్థానికంగా టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన మంచిర్యాలకు చెందిన క్షేత్ర చిట్ ఫండ్ ఎండి ఎంబడి అంజయ్య, మేనేజర్ బండి మల్లేష్‌లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేసి అభినందించారు.అదే విధంగా కోనేరు కోనప్ప ఆశీస్సులతో ఇటీవల కాగజ్‌నగర్ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి మొదటిసారి గ్రామానికి విచ్చేసిన కౌన్సిలర్ బైరిశెట్టి రవికు ఘన స్వాగతం తెలుపుతూ.. ఈ సందర్భంగా సర్పంచ్ దుర్గం పోషన్న , బండి మల్లేష్ వెంకటాచలం, మహేష్‌లు శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దుర్గం పోషన్న, చౌదరి శ్రీనివాస్, జాజిమొగ్గ శ్రీనివాస్, నాయకులు చౌదరి బందన్న, షేక్ బాబు, సయ్యద్ సాజిత్, వెంకన్న, మారయ్య, బండి వెంకటాచలం, కాసిపాక రాకేష్, చౌదరి సురేష్, మల్లేష్, బండి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీరుపై రామడుగు లక్ష్మణ్ ఆగ్రహం



**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో రామడుగు లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్--సీపీఐ కూటమి తరపున గెలిచిన 14 మంది అభ్యర్థుల విజయం ప్రజా తీర్పు అని పేర్కొన్నారు.చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను కావాలనే వాయిదా వేస్తూ ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ శ్రేణులు అలజడి సృష్టించి అధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు తెలిపారు. సీపీఐ అభ్యర్థులు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని, రాష్ట్ర నాయకత్వం కూడా కూటమికి పూర్తి మద్దతు ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రజా తీర్పును గౌరవించి చైర్మన్ పీఠాన్ని కూటమికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# పత్తి కొనుగోలు గడువును మార్చి 20 వరకు పొడిగించాలి...

**నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ కె. హరిత సానుకూల స్పందన**

**వాంకిడి,పీబ్రవరి 20(ప్రజజ్యోతి ):** ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని రైతుల విజ్ఞప్తి మేరకు సిసిఐ ( సి సి ఐ ) ద్వారా పత్తి కొనుగోలు గడువును మార్చి 20 వరకు మరో నెల రోజుల పాటు పొడిగించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ కోరారు. శుక్రవారం ఆయన మార్కెట్ కమిటీ చైర్మన్ మంగతో కలిసి జిల్లా కలెక్టర్ కె. హరిత గారిని మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, ప్రస్తుత నిబంధనల ప్రకారం సిసిఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలు గడువు ముగియనుందని, అయితే నియోజకవర్గంలో సుమారు 90 శాతం మంది రైతులు పత్తి సాగుపైనే ఆధారపడి ఉన్నారని పేర్కొన్నారు.ఇంకా రైతులు తమ పత్తి పంటను తీసే దశలోనే ఉన్నారని,తక్కువ సమయం ఉండటం వల్ల రైతులు తమ పంటను అమ్ముకోలేక ఇబ్బందులు పడే అవకాశం ఉందని, దీనిని ఆసరాగా చేసుకుని దళారులు తక్కువ ధరకే పత్తిని కొనుగోలు చేసే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు మేలు జరగాలంటే గడువును మార్చి 20 వరకు పొడిగించి ఊరట కలిగించాలని కోరారు.

# ఆసిఫాబాద్ మండల సమైక్య ఏపీఎంలు, సీసీలపై చర్యలు తీసుకోవాలి



**ఆసిఫాబాద్, టౌన్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండల సమైక్యంలో 12 మంది వీవోఏల గ్రేడింగ్ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో సెర్ప్ ద్వారా అందాల్సిన వేతనాలు నిలిచిపోయాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ ఆందోళన వ్యక్తం చేశారు. వేతనాలు అందకపోవడంతో సంబంధిత ఉద్యోగులు కుటుంబ సమేతంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను పలుమార్లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని, దాంతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వచ్చిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌తో జరిగిన చర్చల్లో గ్రేడింగ్ వివరాలు నమోదు చేయని ఏపీఎంలు, సీసీలపై తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీత, జ్యోతి, రమా, జయలక్ష్మి, శ్రీలత, రాధా, ఫైమా, రమేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు పుస్తకాలతోనే ముందుకు సాగాలి!మద్యం దృశ్యాల మధ్య కాదు...?

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** ఒకవైపు పుస్తకాలు పట్టుకుని స్కూల్‌కు వెళ్లే చిన్నారులు.. మరోవైపు మద్యం సీసాలు పట్టుకుని నిలబడ్డ పెద్దలు..ఈ వ్యత్యాస దృశ్యం ప్రస్తుతం వాంకిడి మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. అభివృద్ధి చెందుతున్న మండల కేంద్రంలో విద్యాసంస్థల పెరుగుదల ఆనందదాయకమైన విషయమే అయినప్పటికీ, అదే ప్రాంతంలో మద్యం విక్రయ కేంద్రం కొనసాగుతుండటం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యాలయం అనేది కేవలం పాఠ్యపుస్తకాలు నేర్పే స్థలం కాదు, అది ఒక బాలుడి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే పుణ్యక్షేత్రం. అలాంటి విద్యా ప్రాంగణాల సమీపంలో మద్యం దుకాణం ఉండటం తగినదేనా? అనే ప్రశ్న స్థానిక సమాజంలో తీవ్రంగా వినిపిస్తోంది. ప్రధాన రహదారి గుండా పలు గ్రామాల నుంచి చిన్నారులు, కాలేజీ విద్యార్థులు రోజూ రాకపోకలు సాగిస్తున్నారు. అదే దారిలో మద్యం కొనుగోలు కోసం వచ్చే వ్యక్తులు గుమికూడడం, కొందరు మద్యం సేవించి సమీప ప్రాంతాల్లో తిరగడం వంటి దృశ్యాలు విద్యార్థులపై మానసిక ప్రభావం చూపుతాయని తల్లిదండ్రులు భావిస్తున్నారు. చిన్నారుల మనసుపై ముద్ర పిల్లలు చూసేది, విన్నది, అనుభవించేది వారి మనసులో చెరిగిపోని ముద్ర వేస్తుంది. స్కూల్ యూనిఫాం ధరించిన చిన్నారులు ఒకవైపు పుస్తకాలు పట్టుకుని వెళ్తుండగా, మరోవైపు మద్యం సీసాలు పట్టుకున్న వ్యక్తులు కనిపించడం వారికి ఏమి బోధిస్తుంది?కొన్ని సందర్భాల్లో మద్యం సేవించిన వ్యక్తులు స్కూల్ సమీపంలో గోల చేయడం, ప్రవర్తన ప్రదర్శించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఖాళీ మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు స్కూల్ పరిసరాల్లో కనిపించడం తల్లిదండ్రుల్లో భయాందోళనలు కలిగిస్తోంది. ఇది కేవలం అసౌకర్యం మాత్రమే కాదు, విద్యార్థుల భద్రతకు కూడా ముప్పుగా మారవచ్చని వారు అంటున్నారు. విద్య అనేది జ్ఞానం మాత్రమే కాదు, నైతిక విలువల పెంపకానికి కూడా పునాది. చిన్న వయస్సులోనే మద్యం విక్రయ కేంద్రాల దృశ్యాలు, వాటి చుట్టూ ఉన్న వాతావరణం చూసే అవకాశం రావడం బాల్యంలోనే



అలవాట్లపై ఆసక్తి కలిగించవచ్చని కొందరు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. సమాజం మంచి మార్గంలో సాగాలంటే విద్యార్థుల ఎదుగుదల సానుకూల వాతావరణంలోనే జరగాలి. లేదంటే అభివృద్ధి పేరుతో భవిష్యత్తు తరాలపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంది.చట్టపరమైన అంశాలు అమలవుతున్నాయా? స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణల ప్రకారం: ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి మద్యం విక్రయిస్తున్నారట. ధరల జాబితా స్పష్టంగా ప్రదర్శించకపోవడం పారదర్శకతపై అనుమానాలు కలిగిస్తోంది. వయస్సు నిర్ధారణ లేకుండానే యువకులకు మద్యం విక్రయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పండుగల సమయంలో ఇతర దుకాణాలకు కూడా మద్యం సరఫరా చేస్తున్నారట.ఈ ఆరోపణలు నిజమైతే, అవి చట్ట ఉల్లంఘన కింద పరిగణించాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మైనర్లకు మద్యం విక్రయం నిషేధం అయినప్పటికీ, ఆ నిబంధనలు కచ్చితంగా అమలవుతున్నాయా? అనే సందేహం ప్రజల్లో ఉంది. మండల కేంద్రం అభివృద్ధి చెందడం సంతోషకరం. కానీ ఆ అభివృద్ధి మా పిల్లల భవిష్యత్తును ప్రభావితం చేయకూడదు విద్యార్థులు చదువుపై దృష్టి సారించాల్సిన వయస్సులో ఇలాంటి దృశ్యాలు చూడడం వారి మనసులో ఆసక్తి, అనుకరణ భావాలు కలిగించవచ్చని వారు భావిస్తున్నారు. చిన్న వయస్సులోనే మద్యం అలవాటు పడటం ఆరోగ్యానికి, భవిష్యత్తుకు ప్రమాదకరం అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 22 న నిర్వహిస్తున్న సింగరేణి కార్మికుల మహాసభ సభకు సంబంధించి విస్తృత స్థాయి ప్రచార కార్యక్రమాలు

**మంచిర్యాల, 20, ఫిబ్రవరి( ప్రజా జ్యోతి) :** ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 22 న )నిర్వహిస్తున్న సింగరేణి కార్మికుల మహాసభ సభకు సంబంధించి విస్తృత స్థాయి ప్రచార కార్యక్రమాలు జెట్టి శంకర్రావు, కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు సారథ్యంలో మైన్స్, డిపార్ట్మెంట్ ల ఇంచార్జ్ కేంద్ర నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ఉపాధ్యక్షులు జుట్టు శంకర్రావు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, కార్మికుల ప్రధాన సమస్యలు అలాగే నాలుగు లేబర్ కోడ్స్ రూపంలో వచ్చిన నల్ల చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఈ మహాసభను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సింగరేణి భవిష్యత్తు పరిరక్షణే లక్ష్యమని అన్నారు. బి.జన ప్రసాద్, సెక్రటరీ జనరల్, ఐఎన్టీయూసీ, మరియు తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ అధ్యక్షతన ఈ మహాసభ జరుగనుందన్నారు. ముఖ్య అతిథిగా ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. విశిష్ట అతిథులుగా కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారన్నారు. మంచిర్యాల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ “ ప్రజా ప్రభుత్వానికి “ మద్దతుగా సింగరేణి కార్మికుల సహకారంతో విజయం సాధించిన కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్, మేయర్ లకు ముఖ్య అతిథుల సమక్షంలో



పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘన సన్మానం చేయనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో ముఖ్య అతిథి దేశవ్యాప్తంగా బొగ్గుగని కార్మికుల సమస్యలు, నాలుగు లేబర్ కోడ్స్ ప్రభావం మరియు వాటిని ఎదుర్కొనే కార్యాచరణపై సమగ్ర వివరణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపాలపల్లి సభలో సింగరేణి కార్మికులకు ప్రకటించిన సొంతింటి పథకం, అలవెన్సులపై ఇన్కమ్ టాక్స్ రద్దు, కార్పొరేట్ మెడికల్ బోర్డు పునరుద్ధరణ వంటి 15 ముఖ్య డిమాండ్ల అమలు విషయమై ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మహాసభలో వివరించనున్నట్లు తెలిపారు.

# పత్తి కొనుగోలు గడువును మార్చి 15 వరకు పొడిగించాలి

పత్తి చేనులను రైతులతో కలిసి పరిశీలించిన సిర్పూర్ (టి)మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



ఫిబ్రవరి 20, సిర్పూర్(టి) నియోజక వర్గంబిప్రజా జ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలో పత్తి కొనుగోలు గడువును మార్చి 15 వరకు పొడిగించాలని సిర్పూర్ మాజీ శాసన సభ్యులు కోనేరు కోనప్ప కోరారు. ప్రస్తుతం (సిసిఐ) అధికారులు పత్తి కొనుగోళ్లు ఫిబ్రవరి 20 వరకు మాత్రమే కొనసాగుతాయని ప్రకటించగా, నేటితో గడువు ముగిసింది. అయితే వర్షాల ఆలస్యం కారణంగా ఇంకా అనేక ప్రాంతాల్లోపత్తి చేనులోనే ఉందని వారు తెలిపారు.ఈ నేపథ్యంలో పెంచికల్పేట్ మండలంలోని పత్తి చేనులను రైతులతో కలిసి పరిశీలించిన కోనేరు కోనప్ప మాట్లాడుతూ..ఇంకా అనేక గ్రామాల్లో పత్తి కోత పూర్తికాలేదని చెప్పారు. కొన్ని చోట్ల వర్షాల కారణంగా ఆలస్యమైతే, మరికొన్ని ప్రాంతాల్లో కార్మికుల కొరత వల్ల పత్తి తీయడం నెమ్మదిగా సాగుతోందని వివరించారు.చాలా మంది రైతులు ఇప్పటికే కోత తీసిన పత్తిని నిల్వ ఉంచుకున్నప్పటికీ, మార్కెట్‌కు తరలించేందుకు తగిన సమయం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతులు ఆర్థికంగా కష్టాల్లో ఉన్న ఈ సమయంలో కొనుగోలు గడువు ముగిస్తే తీవ్ర నష్టాలు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు పత్తి విక్రయించే అవకాశం రైతులకు కల్పించాలంటే సిసిఐ అధికారులు తక్షణమే స్పందించి గడువును మార్చి 15 వరకు పొడిగించాలని కోనప్ప డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇదిలా ఉండగా, స్థానిక రైతులు కూడా కొనుగోలు గడువు పొడిగింపుపై ఆశాభావం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నారని అన్నారు.

# సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు గడువును పెంచాలి



వాంకిడి, ఫిబ్రవరి 20( ప్రజా జ్యోతి ) : ఆసిఫాబాద్ జిల్లాలో ఐసీసీ పత్తి కొనుగోలు గడువు నేటితో ముగియనున్న నేపథ్యంలో పత్తి రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ విషయంపై సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దినకర్ శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికీ సుమారు 50 శాతం పత్తి రైతుల ఇళ్లలోనే నిల్వగా ఉందన్నారు. వర్షాల కారణంగా, కూలీల కొరతతో పాటు రవాణా సమస్యల వల్ల పత్తి మొత్తం కొనుగోలు కేంద్రాలకు తరలించలేకపోయామని రైతులు చెబుతున్నారని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఐసీసీ కొనుగోలు గడువు ముగిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలు మూసివేస్తే ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరలు చెప్పి రైతులను దోచుకునే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే కొందరు వ్యాపారులు మద్దతు ధర కంటే తక్కువకు పత్తి కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. పత్తి పండించడానికి రైతులు భారీగా పెట్టుబడులు పెట్టారని, సరైన ధర రాకపోతే అప్పుల బారిన పడే ప్రమాదం ఉందని చెప్పారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పత్తి కొనుగోలు గడువును కనీసం మార్చి 30 వరకు పొడిగించాలని, అలాగే అన్ని కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గోడిసెల.కార్తీక్.రాజేందర్. నిఖిల్ ఉన్నారు

# గంభీరావుపేటలో వీ.ఓ భవన నిర్మాణానికి భూమి పూజ



తిర్యాణి, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి): మండలంలోని గంభీరావుపేట గ్రామంలో వి. ఓ(ఖూ) కార్యాలయ భవన నిర్మాణానికి శుక్రవారం గ్రామ సర్పంచ్ జుమ్మిడి కిష్టయ్య భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి మరియు అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని కొనియాడారు. ఇందిరమ్మ రాజ్యంలోని ఆశయాలకు అనుగుణంగా, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని స్వయం శక్తితో ఎదగాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ?ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు మెరుగైన వసతులు కల్పించేందుకే ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో మహిళా సాధికారత కోసం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో ?రేగొండ సంతోష్,జుమ్మిడి అరుణ,?దుమ్మటి భూలక్ష్మి, ?మాజీ ఉపసర్పంచ్ లింగంపల్లి రాణి ?కొరివి రజిత, ?శ్రీనివాస్, జుమ్మిడి స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# విజేతలకు బహుమతుల అందజేత

పెంచికల్పేట్ మండలం, ఫిబ్రవరి. 20.ప్రజాజ్యోతి: పెంచికల్ పేట్ మండలం గుంట్లపేట గ్రామంలో యువత ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో గుంట్లపేట జట్టు విజయం సాధించగా, బెజ్జూర్ మండలం తలాయి జట్టు రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గారు విజేతలకు మరియు రన్నర్ జట్లకు బహుమతులు అందజేశారు.... ఈ సందర్భంగా కోనప్ప గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. యువత క్రీడల్లో ముందుకు రావడం ద్వారా శారీరక దృఢత్వం, క్రమశిక్షణ మరియు ఐక్యత పెరుగుతాయని అన్నారు. స్థానికంగా టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన మంచిర్యాలకు చెందిన శ్రీ క్షేత్ర చిట్ ఫండ్ ఎండి ఎంబడి అంజయ్య, మేనేజర్ బండి మల్లేష్‌లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేసి అభినందించారు.... ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దుర్గం పోషన్న, చౌదరి శ్రీనివాస్, జాజిమొగ్గ శ్రీనివాస్, నాయకులు చౌదరి బండన్న, షేక్ బాబు, సయ్యద్ సాజిత్, వెంకన్న, మారయ్య, బండి వెంకటాచలం, కాసిపాక రాకేష్, చౌదరి సురేష్, మల్లేష్, బండి మహేష్ తదితరులు పాల్గొన్నారు....

# ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా టీజీసెట్ --2026 పరీక్ష

గురుకుల ప్రవేశ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి: ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష (౧+జజుబ--2026)ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గురుకుల సమన్వయ అధికారి శారద మేడం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదవ తరగతి ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్షతో పాటు 6, 7, 8, 9 తరగతుల మిగిలిన సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్షను ఈనెల 22న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మొత్తం 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్లను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకోవాలని సూచించారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దని స్పష్టం చేశారు. విద్యార్థులు పరీక్షకు ఎగ్జామ్ ప్యాడ్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ పెన్నులు తీసుకురావాలని, నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయాలని కోరారు.



# బిజెపి పార్టీ అభివృద్ధికి అందరు కృషి చేయాలి



**మంచిర్యాల, 20, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలో బిజెపి పార్టీ అభివృద్ధికి బాధ్యతలు తీసుకున్నా అందరు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి కోరారు . భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ల ఆదేశానుసారం బిజెపి సంస్థగత నియామకంలో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో శుక్రవారం పలువురికి పలురకాల బాధ్యతలను ఇస్తూ నియమించడం జరిగింది. . నల్ల రవి- బీసీ మోర్చా అధ్యక్షులు, ముల్కల్ల కుమార్ -ఎస్సీ మోర్చా అధ్యక్షులు , నల్లపు రమేష్ -- ఉపాధ్యక్షులు, బైరాం లక్ష్మి- మహిళా మోర్చా అధ్యక్షులు, అంకం సంగీత - మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, అంకం- మనోజ్ కార్యదర్శి, అక్కిరెడ్డి వెంకటేష్- కార్యదర్శి, ఉప్పమల్ల రాజేంద్రప్రసాద్ - ఉపాధ్యక్షులు, కుడిమెల తిరుపతి - కార్యదర్శి , నాంపల్లి శ్రీనివాస్- బీసీ మోర్చా అధ్యక్షులు, బండేలా స్వాతి - మహిళా మోర్చా అధ్యక్షురాలు , కోటగిరి స్వాతి - ఉపాధ్యక్షురాలు, జగ్జీత్ సింగ్ - సోషల్ మీడియా కన్వీనర్ గా రఘునాథ్ సమక్షంలో మండల అధ్యక్షుల ను నిమిస్తూ ప్రకటన చేశారు .ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, రంగ శ్రీశైలం, కుర్రే చక్రవర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కోడి రమేష్, రాచర్ల సంతోష్ , తదితరులు పాల్గొన్నారు.

# ఉపకేంద్రం పరిధిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ అన్ని కార్యక్రమాలను శాతం శాతం పూర్తి చేయాలి



**మంచిర్యాల, 20, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** ఉపకేంద్రం పరిధిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ అన్ని కార్యక్రమాలను శాతం శాతం పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత తెలిపారు . మంచిర్యాల జిల్లాలోని ఇటిక్యాల ఉప కేంద్రమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. వెంకట్రావుపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇటిక్యాల ఆయుష్మాన్ ఆరోగ్య ఉప కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలపై పర్యవేక్షణ చేపట్టారు. ఈ సందర్భంగా ఉపకేంద్రం పరిధిలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ఉపకేంద్రం పరిధిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ అన్ని కార్యక్రమాలను శాతం శాతం పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా టీకాలు, గర్భవతుల నమోదు, అసంక్రమణ వ్యాధుల గుర్తింపు, అవగాహన కల్పన, అవసరమైన చికిత్సలు అందించడం వంటి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఆశా ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించాలని సూచించారు. కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వంటి వ్యాధుల నివారణకు గ్రామస్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు. ఈ దిశగా సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు సమీక్షలు నిర్వహిస్తూ పారిశుధ్య చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని గ్రామపంచాయతీ సమావేశాల ద్వారా తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. . ఈ కార్యక్రమంలో ఆశా ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్ మార్త, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు పాల్గొని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

## ఆసిఫాబాద్‌లో ఘనంగా 'ఇందిరమ్మ ఇంటి' గృహ ప్రవేశం

**కాంగ్రెస్: పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం**

**ఆసిఫాబాద్,టౌన్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ పట్టణంలోని సందీప్ నగర్ కాలనీలో 'ఇందిరమ్మ ఇంటి' లబ్ధిదారులు ఎన్న. తిరుమల--పోషన్న నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశ మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ఆసిఫాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథులు లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి నూతన గృహంలో ప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గూడు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన తిరుమల--పోషన్న కుటుంబ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, స్థానిక వార్డు కౌన్సిలర్ రాపర్తి కార్తీక్, వైరగడే గోవింద్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# నూతన గ్రంథాలయ భవనానికి భూమి పూజ

**?తిర్యాని ఫిబ్రవరి 20( ప్రజా జ్యోతి) :** గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తూ, తిర్యాని మండలంలోని గంభీరావుపేట గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిత్తారి సాగర్, స్థానిక సర్పంచ్ జుమ్మిడి కిష్టయ్య సంయుక్తంగా నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విజ్ఞానమే అసలైన ఆయుధమని, గ్రామీణ యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో ఈ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ?పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఈ భవనం ఒక వేదికగా నిలుస్తుందని ఆకాంక్షించారు. ?మారుమూల ప్రాంతాల్లో విద్యా వనరులను పెంచడమే ప్రభుత్వ మరియు స్థానిక ప్రజాప్రతినిధుల ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెరుమండ్ల వెంకటేశం గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడిగల అమర్, కొరివి శ్రీను, జుమ్మిడి అరుణ, కొరివి రాహుల్, బర్ల శ్రీనివాస్, దాగం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## అంగరంగావైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహాప్రతిష్టాపన



**పెంచికల్పేట్ మండలం,ఫిభ్రవరి. 20:ప్రజాజ్యోతి.** పెంచికల్పేట్ మండలంలోని బొంబాయి గూడ గ్రామంలో శుక్రవారం శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమం మూడు రోజుల పాటు ఒక కొత్త పండుగ వాతవరణం నెలకొంది . ఇట్టి మహోత్సవ కార్యక్రమానికి సిర్పూర్ నియోజకవర్గ ఎం ఎల్ ఏ పాల్వాయి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ బొంబాయి గూడ గ్రామ ప్రజలు మరియు చుట్టూ గ్రామాల ప్రజలు ఇట్టి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు అయ్యారని తెలియజేసారు. కార్యక్రమానంతరం అన్న,తీర్థ ప్రసాదాలు స్వీకరించి ప్రజలు సుఖ శాంతులతో జీవించాలని గ్రామ క్షేమం మరియు అభివృద్ధి వంటి విషయాల గురించి భక్తులకు తెలియజేసారు.

## ఇందనపల్లి రేంజ్ లో పర్యటించిన శిక్షణా బీట్ అధికారులు.



**జన్నారం,ఫిబ్రవరి20(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ కి చెందిన శిక్షణ లో ఉన్న అటవీశాఖ బీట్ అధికారులు శుక్రవారం రోజున జన్నారం డివిజన్ లోని ఇంధనపెల్లి రేంజ్ లో పర్యటించారు. ఇంధనపెల్లి రేంజ్ లోని పలు బీట్ లలో పర్యటించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెదురు తో తయారు చేసిన వస్తువులను సందర్శించారు. అలాగే పాలగోరి శివారు లోని అక్రమ చెట్లు నరికిన ప్రదేశాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఏ సి ఎఫ్, టీజీఎఫ్ఏ టూర్ ఆఫీసర్ వంశీకృష్ణ, ఫిజికల్ ఇంస్ట్రాక్టర్ కొండల్ రావు, ఇంధనపెల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ, డిఆర్ఓ విజయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



## అంగడి బజార్ జామా మస్జీద్ నూతన కమిటీకి శుభాకాంక్షలు.

**మందమర్రి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):** మందమర్రి పట్నంలోని అంగడి బజార్ ప్రాంతంలో ఉన్న మందమర్రి జామా మస్జీద్ నూతన కమిటీ ఇటీవల బాధ్యతలు స్వీకరించింది. కమిటీ ప్రెసిడెంట్‌గా రహమద్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎండీ ఖాదర్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ ఎండి అబ్బాస్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మస్జీద్ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణలో కమిటీ సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కమిటీ సభ్యులు కూడా మస్జీద్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. జామా మస్జీద్ ఇమామ్ అబ్దుల్ సమద్ కొత్త కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ అన్వర్, సలావుద్దీన్, ఎండీ అహమ్మద్, మున్వర్ బాబా, ఎండీ అబ్బు, ఎండీ జాఫర్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి: అజ్మీరా శ్యామ్ నాయక్ ధీమా

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ మున్సిపాలిటీని ఆదర్శవంతమైన పట్టణంగా అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ అజ్మీరా శ్యామ్ నాయక్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్లతో కలిసి జిల్లా కలెక్టర్ కే. హరిత కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌తో జరిగిన చర్చల్లో, పట్టణంలోని ప్రధాన సమస్యలపై, ముఖ్యంగా అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించాల్సిన అవసరంపై, పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాల్సిన అవసరం, మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో పాలనాపరమైన సహకారం, అవసరమైతే నిధుల మంజూరు చేయాలన్న అంశాలను వారు విన్నవించారు. ఈ సందర్భంగా అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, "ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని తారసపడకుండా కౌన్సిలర్లు సమన్వయంతో పని చేసి వార్డుల అభివృద్ధికి కృషి చేస్తారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చూస్తూ, ప్రజా సమస్యలపై కలెక్టరేట్ అధికారులతో నిరంతర సంప్రదింపులు జరుపుతాము" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, మున్సిపల్ కౌన్సిలర్లు అబ్దుల్లా, కార్తీక్, గోవింద్, స్వప్న రాణి, భాగ్యలక్ష్మి, వినోద్, మరియు కాంగ్రెస్ నాయకులు రఫీక్, నిఖిల్, రాజేందర్, సాయి పాల్గొన్నారు.



## హనుమాన్ మందిరం కు విరాళం అందించిన ఆదిత్య కండెస్కార్

**ఆదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 20, ( ప్రజా జ్యోతి ):** అదిలాబాద్ పట్టణంలో చేరుకట్ట జాగృతి హనుమాన్ మందిర్ పునరనిర్మాణానికి శుక్రవారం ఉదయం పది గంటల ముప్పై నిముషాలకి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఆదిత్య కండెష్కర్ మరియు ఆలయాకమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి ఆదిత్య కండెష్కర్ ఆలయానికి తనవంతుగా యాభై ఒకటి వేల రూపాయలు ఆలయ పూజారి బహదూర్ స్వామి గారికి విరాళం అందించి భక్తిని చాటారు . ఈ పునరనిర్మాణానికి అందరూ సహకరించి తమకి తోచినంత విరాళాలు అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఆలయ పూజారి బహదూర్ స్వామి కోరారు. ఈ కార్యక్రమం లో అవారి సాగర్, పి.శేఖర్, నందు, నారాయణ ,పోచన్న తదితరులు పాల్గొన్నారు. తీర్పేల్లి వార్డ్ నెంబర్ మూడు లో గెలచిన వెంటనే పనులు ప్రారంభనికి విచ్చేసిన ఆదిత్య కండెష్కర్ ను వార్డ్ ప్రజలు ఘనంగా సన్మానం చేసారు. ఇలాంటి సేవలు ఇంకా చేస్తూ మరింత స్థాయికి ఎదగాలని కోరారు.



## ఆసిఫాబాద్‌లో ఘన ఇఫ్తార్ విందు: అన్ని మతాల ఐక్యతకు ప్రతీక

**జాడి వినోద్ ఆధ్వర్యంలో 1వ వార్డులో ఇఫ్తార్ కార్యక్రమం**

**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 20 ప్రజా జ్యోతి :** రంజాన్ పండుగను పురస్కరించుకుని ఆసిఫాబాద్ పట్టణంలోని 1వ వార్డులో స్థానిక కౌన్సిలర్ జాడి వినోద్ గురువారం రాత్రి ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్, మరియు 15వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ల హాజరయ్యారు. కాన్ఫరెన్స్ లో అజ్మీరా శ్యామ్ నాయక్ మరియు సుగుణక్క రంజాన్ పండుగను ప్రేమ, సహనం మరియు సోదరభావానికి ప్రతీకగా పేర్కొన్నారు. వారు ఉపవాసం ద్వారా ఆత్మ నియంత్రణ మరియు సేవా భావం పెంపొందుతుందని, అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవించడం సమాజంలో మంచి వాతావరణాన్ని సృష్టిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జంకాపూర్ మసిద్ సదర్ ఎండీ నిజాం అమన్ భాయ్ తారిఖ్, మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి, సుజాయిత్ ఖాన్, రఫ్ఫు బాబు.కమార్, చిన్న, తాజ్.అమర్.నజీర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బీడీ కార్మికుల ఆశాజ్యోతికి కన్నీటి నివాళి

**బోథ్, ఫిబ్రవరి, 20 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని బీడీ కార్మిక సంఘ కార్యాలయ ఆవరణలో శుక్రవారం దేశాయ్ బీడీ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ దివంగత నితిన్ భాయ్ కి కార్మిక సంఘం టేకేదారుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎన్నో కుటుంబాల జీవితాలకు ఉపాధి కల్పించి వెలుగులు నింపిన ఆశాజ్యోతి గా అభివర్ణించారు. నేటికీ బీడీ పరిశ్రమ ఈ ప్రాంతంలో ఒక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతూ దాని అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి నితిన్ బాయ్ అని కొనియాడారు. అటువంటి వ్యక్తి ఇటీవల పరమపదించడం బీడీ పరిశ్రమకు ఒక తీరని లోటని పేర్కొన్నారు. ఎన్ని ఒడిదడుగులు వచ్చిన బీడీ పరిశ్రమను కుంటు పడకుండా కార్మికులకు ఉపాధి ఉండేలా చూసిన ఘనత ఆయనదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, టేకేదారులు తదితరులు పాల్గొన్నారు



## కొమరం భీమ్ కాలనీఆదివాసి గిరిజనుల సమస్యలు పరిష్క రించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి):** కొమరం భీమ్ కాలనీలో నివ సిస్తున్న ఆదివాసీలకు ఇంటి నంబర్లు విద్యుత్ మీటర్లు వెం టనే మంజూరు చేయాలని తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు.అదిలాబాద్ జిల్లా మావల మండలం కొమ రం భీమ్ కాలనీ లో 2007 నుండి 2026 నేటి వరకు 19 సంవత్సరాలుగా నివసిస్తున్న ఆదివాసీలకు, ఇండ్లకు ఇంటి నెంబర్లు, విద్యుత్ మీటర్లు కే టాయించాలని డిమాండ్ చే స్తూ శుక్రవారం అదిలాబాద్ మున్సిపల్, టిజి ఎన్ పి డి సి ఎల్ ఎస్ ఈ?, అదిలాబాద్ కా ర్యాలయంలో ముందర ఆది వాసీలు ధర్నా నిర్వహించారు. అనంతరం మెమోరాండం స మర్పించారు. .ఈ కార్యక్రమంలో గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యద ర్శి ,గోడం రేణుక ఆదివాసి మ హిళా సంఘం జిల్లా అధ్యక్షు రాలు ,ఉయిక ఇందిర ఆదివాసి మహిళా సంఘం జిల్లా ఉ పాధ్యక్షురాలు ,సలాం వరుణ్ ఆదివాసి విద్యార్థి సంఘం జి ల్లా ప్రధాన కార్యదర్శి, గెడం విష్ణు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు,మర్సకుల అశోక్ విద్యార్థి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు, దండిగే సందీప్ ఆత్రం గణపతి డివిజన్ కమి టీ అధ్యక్షులు,సోయం లలితా ఆదివాసి మహిళా సంఘం డి విజన్ అధ్యక్షురాలు, వేధమ ముకుంద రావు, మావల మం దల అధ్యక్షులు తొడసం ప్రకా ష్,మెస్రం తులసీ రాం కాలనీ ఆదివాసీలు పాల్గొన్నారు.



# ‘సాక్షి’ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ

**నేరడిగొండ ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి ):** నేరడిగొండ: పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ‘సాక్షి’ మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఎస్సీ స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు. తేజాపూర్, కుమారి, కుంటాల పాఠశాలల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ ,మధుసూదన్ రెడ్డి, అంబారావ్ ల ఆధ్వర్యంలో తేజాపూర్, కుమారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు కుంటాల బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యసామగ్రి, మోడల్ ప్రశ్నాపత్రాలు, పరీక్షా సన్నద్ధతకు ఉపయోగపడే మార్గదర్శక పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా సాక్షి రిపోర్టర్ కొప్పుల ప్రమోద్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో ‘సాక్షి’ మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమయ్యే స్టడీ మెటీరియల్ను సంస్థ ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ‘సాక్షి’ పత్రిక రంగంలో రాణిస్తూనే



విద్యార్థుల సౌకర్యార్థం పదో తరగతిలో మంచి మార్కులు సాధించేలా తోడ్పాటునందిస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యా వనరులు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. సరైన మార్గదర్శకంతో కష్టపడి చదివితే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ పాఠశాల ను పరిశీలించిన అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్

**ఆదిలాబాద్ టౌన్, ఫిబ్రవరి 20 (ప్రజా జోతి ) :** ఆదిలాబాద్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల ను శుక్రవారం అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ( ఏ.ఎం. ఓ ) బి. లక్షణ్ , అసిస్టెంట్ అకాడమిక్ ఆఫీసర్ అజయ్ ఎస్ ఎస్. ఎస్. ఏ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో సందర్శించి అకాడమిక్ పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా తరగతి గదిలో బోధన విధానాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు విలువైన సూచనలు అందించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరచడానికి తీసుకోవలసిన చర్యలపై మార్గదర్శకాలు ఇచ్చారు. అదేవిధంగా పాఠశాల వంటగది మరియు స్టోర్ రూమ్ లో పరిశీలించి పరిశుద్ధతను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. పాఠశాల నిర్వహణ, క్రమశిక్షణ, విద్యా ప్రమాణాల పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు క్రమశిక్షణ,నైతిక



విలువలను తెలియపరచారు. పాఠశాల లో నిరంతరం కృషి చేస్తున్న సిబ్బందిని ప్రశంసించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు రవికాంత్ రెడ్డి, గణేష్,హారిక, పాల్గొన్నారు .

# నేరడిగొండ గడ్డపై.. తెల్లబంగారానికి ‘కౌడి’ కష్టాలు

**నేరడిగొండ ఫిబ్రవరి20( ప్రజాజ్యోతి ):** ఆరుగాలం శ్రమను.. అమ్ముకోలేని దుస్థితి నేరడిగొండ పత్తి రైతుకు.. తీరని అరి గోస! ముగింపు గడియల వేళ.. ముసురుతున్న ఆందోళన

కన్నీటి తడిలో తడిసి.. కౌడి పత్తిగా మిగిలిన ఆశలు!గింజ బాగులేదని గెంటేస్తున్నారు..నాణ్యత లేదంటూ నలిపేస్తున్నారు!చెమట చుక్కను విత్తనం చేసి.. గుండెను నాగలి చేసి ఏరుకొచ్చిన తెల్లబంగారం.. ఇవాళ నల్లటి నిప్పుకణికైంది! “గింజ గట్టిగా లేదు.. నాణ్యత అస్సలు లేదు” అంటూ కొనుగోలు కేంద్రాల ముందు ‘నో’ చెప్తుంటే..

మట్టిని నమ్ముకున్న రైతు.. నట్టేట మునిగిపోవాలా? ఈరోజే ఆఖరి రోజని.. గుండెపై తన్నుతున్న దడ!గంటలు గడుస్తున్నాయి.. గడువు ముగిసిపోతోందిబస్తాల మీద కూర్చుని.. రాత్రంతా అన్నదాత జాగారం!తేమ ఎంతుందో చూసే యంత్రం ఉంది కానీ.. కళ్ళలో తడిని చూసే మనసు అధికారులకు లేదా? ‘కౌడి’ పత్తి అయినా.. కష్టపడి పండించింది కాదా? రెక్కలు ముక్కలు చేసుకుంటే.. రాని ధర వెక్కిరింతేనా?రైతు రాజట.. అది గోడల మీద రాతేనా?పండించే వాడే పడరాని పాట్లు పడుతుంటే..కొనేవాడు కొర్రీలు పెట్టి కాలం వెళ్లదీస్తుంటే..

నేరడిగొండ గుండెల్లో రగులుతోంది ఆవేదన సెగ! అధికారులు మేల్కోరా? అన్నదాత గోస వినరా? సీజన్ ఆఖరి గంటల్లో.. ఆదుకునే నాథుడే లేడా? నేరడిగొండ మండలంలో పత్తి కొనుగోలుకు నేడే ఆఖరి రోజు కావడంతో వందలాది మంది రైతులు మార్కెట్కు తరలివచ్చారు. అయితే, సీజన్ చివరలో వచ్చే పత్తిలో గింజ బాగులేదని, అది నాణ్యత లేని ‘కౌడి పత్తి’ అని అధికారులు తిరస్కరిస్తుండటంతో రైతులు అరి గోస పడుతున్నారు. నిబంధనల సాకుతో తమను దళారుల పాలు చేయవద్దని, ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.





# ఏలేటి మోహన్ రెడ్డి ని పరామర్శించిన - ఆడే గజేందర్

**నేరడిగొండ ఫిబ్రవరి 20( ప్రజాజ్యోతి):** నేడు నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి మోహన్ రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న ఆడే గజేందర్ ఈ రోజు వారి ఇంటికెళ్ళి పరామర్శించి, ఆరోగ్యక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట నాయకులు బద్దం పోతారెడ్డి,యండి సద్దాం,ఆత్మ డైరెక్టర్ స్వామి,మౌలానా విలాస్ తదితరులు ఉన్నారు.

# తప్పిపోయిన ఐదేళ్ల చిన్నారి తల్లి చెంతకు చేర్చిన పోలీసులు



**బాసర, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి ):** బాసరలోని బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంకు అమ్మవారి దర్శనం కోసం వచ్చిన ఓ భక్తురాలి ఐదేళ్ల కూతురు తప్పిపోయిన ఘటనలో పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఆలయ సమీపంలోని వాటర్ ప్లాంట్ వద్ద చిన్నారి ఒంటరిగా కూర్చొని ఏడుస్తుండగా పెట్రోల్ మొబైల్ విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ సంతోష్ గమనించారు. వెంటనే చిన్నారిని తన ఆధీనంలోకి తీసుకొని ఆమె



తల్లి వివరాలు సేకరించి, తల్లిని గుర్తించి సురక్షితంగా ఆమె చెంతకు చేర్చారు. తప్పిపోయిన చిన్నారిని సురక్షితంగా తిరిగి అందించినందుకు తల్లి ఆనందంతో పాటు అమ్మవారి భక్తులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారిని తల్లి చెంతకు చేర్చిన హెడ్ కానిస్టేబుల్ సంతోష్ను ఉన్నతాధికారులు, స్థానికులు అభినందించారు.

# అదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బోరంచు శ్రీకాంత్ రెడ్డి.?

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి):** గత కొన్నేళ్లుగా ఎదురుచూ స్తున్న నామినేటెడ్ పదవుల భర్తీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలు స్తోంది. కాంగ్రెస్ పార్టీ లో సీని యర్ నాయకులు అనేక మం ది నామినేటెడ్ పదవులపై ఆశపడి వేచి చూసే ధోరణినిఅ వలంబిస్తున్నారు. పార్టీ కోసం కష్టపడ్డ తమకు ఇక నా మినే టెడ్ పోస్టులు తప్పని సరిగా అధిష్ఠానం కట్టబెడుతుందని, తమ కష్టాన్ని గుర్తిస్తుందన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. వచ్చే మార్చి 15 లోపు నామి నేటెడ్ పదవుల భర్తీప్రక్రియ పూర్తి చేస్తామని టి పిసిసి ప్రక టించడంతో నేతల్లో ఆశలు చిగురించాయి. గత పంచా యతీ ఎన్నికల ముందు పార్టీ సంస్థాగత పదవుల ను భర్తీ పూర్తిచేసిన కాంగ్రెస్ పార్టీ అధి ష్ఠానం ఇక మిగిలిన నామినేటె డ్ పోస్టుల భర్తీని కూడా పూర్తి చేయాలని సంకల్పించినట్లు తెలుస్తోంది. పార్టీ సంస్థాగత పదవుల కోసం జిల్లాలో అనేక మంది నాయకులు పోటీ పడ్డా రు. పోటీ పడ్డవారికి కాకుండా సామాజిక వర్గాలుగా పార్టీ ప దవులను అధిష్ఠానం కట్టబె ట్టింది. ఈ సంస్థాగత పదవుల వల్ల అనేక మంది సీనియర్లు పదవులు లభించని వారు ని రాశనిస్పృహలతో ఉన్నారు. అయితే వారిని నిరాశ నుండి దూరం చేసి సంతృప్తి పరచా లనే సంకల్పంతో పార్టీ అధిష్ఠా నం నామినేటెడ్ పదవుల భర్తీ కి త్వరలో శ్రీకారం చుట్టే అవ కాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఈ మార్చి 15 వరకు నామినేటెడ్ పదవులు అన్నింటిని భర్తీ చే యాలని సంకల్పించినట్లు పా ర్టీ వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్ర జిల్లా స్థాయి నామినేటె డ్ పదవులు అన్నింటిని భర్తీ చేసే యోచనలో ఉన్నట్లు నా యకులు తెలిపారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్ మార్కె ట్ కమిటీ చైర్మన్ గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉంది. దీనిని కూడా భర్తీ చేసేం దుకు అధిష్ఠానం నిర్ణయం తీ సుకున్నట్లు సమాచారం. అది లాబాద్ మార్కెట్ కమిటీ చైర్మ న్ గిరి కోసం అనేకమంది సీని యర్ లు పోటీపడుతున్నారు. అయితే గత కొంతకాలంగాఈ మార్కెట్ కమిటీ చైర్మన్ కోసం అనేక పైరవీలు కూడా జరుపు తున్నట్లు తెలిసింది. పార్టీని తన భుజస్కందాలపై వేసుకొ ని నడిపిస్తున్న కంది శ్రీనివాస రెడ్డి దీనిని మొదట ఆ శించా రు. అయితే గత అసెంబ్లీ ఎ న్నికల్లో టికెట్టు ఇచ్చినప్పటికీ ఆయన ఓటమి పాలు కావ డం వల్ల అధిష్ఠానం పునరాలో చిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక సారి అవకాశం కల్పించడం జ రిగిందని, ఇక నామినేటెడ్ పదవుల్లో ఇతరులకు అవకా శం ఇస్తామన్న ఆలోచనకు వ చ్చినట్లు తెలిసింది. అయితే మార్కెట్ చైర్మన్ గిరి కోసం మాజీ జెడ్పిటిసి సభ్యుడు గోక గణేష్ రెడ్డి, మాజీ డిసిసిబి చై ర్మన్ దామోదర్ రెడ్డి తోపాటు చంటి, ఇటీవలే పదవి కాలం ముగిసిన అడ్డి బోజారెడ్డి కూ డా ఈ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. గత పంచాయతీ ఎన్నికల ముందే భర్తీ కావలసిన ఈ పదవుల ను ఆర్భాటంగా పంచాయతీ ఎన్నికల ప్రకటన వెలువడటం వల్ల వాటిని వాయిదా వేసినట్లు సమాచారం అయితే ఇటీ వల మున్సిపల్ ఎన్నికలు ము గిసిన అనంతరం ఇక నామినే టెడ్ పదవుల భర్తీ ప్రక్రియ ను పూర్తి చేయాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం. అయితే ఇదిలా ఉండగా అది అదిలా బాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అభ్యర్థి కూడా పార్టీ అ ధిష్ఠానం నిర్ణయించినట్లు తెలి సింది. ఎలాంటి పదవులు ఆ శించకుండా గత కొంతకాలం గా సీనియర్ గా పార్టీ కార్య క లాపాలలో చురుగ్గా పాల్గొంటు న్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి అదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వాలని అధి ష్ఠానం నిర్ణయించి నట్లు సమా చారం. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా బోరంచు శ్రీకాంత్ రెడ్డి ని అది లాబాద్ మార్కెట్ కమిటీ చైర్మ న్ నియమించేందుకు గ్రీన్ సి గ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. తె లంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహా రాల ఇంచార్జ్ మీనాక్షి శేషాద్రి నుంచి కూడా బోరంచు శ్రీకాం త్ రెడ్డికి ఆశీస్సులు లభించి నట్లు సమాచారం. గత పంచా యతీ ఎన్నికల ముందు, ఆత ర్వాత జరిగిన పార్టీ సంస్థాగత పదవుల భర్తీ సమయంలో డిసిసి అధ్యక్ష పదవి కోసం బోరంచు శ్రీకాంత్ రెడ్డి విశ్వప్రయత్నాలు జరిపారు. డిసిసి అధ్యక్షునిగా నియమించినట్లు చివరి వరకు ఉత్కంఠ గా అధిష్ఠానం నుంచి చివరికి నరేష్ జాదవ్ ఆ పదవి వరించింది. సామాజిక వర్గాల ప్రాతిపదికన అధిష్ఠానం విచారణ జరపడం వల్ల ఆ పదవి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నుండి చేజారిపోయి నరేష్ జాదవ్ కు వరించినట్లు తెలుస్తోంది. అయితే దీనిలో కూడా అధిష్ఠానం బోరంచు శ్రీకాంత్ రెడ్డిని విచారించి మెప్పించి పార్టీ డిసిసి అధ్యక్ష పదవిని కాదని నరేష్ జాదవ్ కు ఇచ్చి నట్లు తెలుస్తోంది. అదిలాబాద్ మార్కెట్ కమిటీ కోసం తీవ్ర పోటీ ఏర్పడడంతో పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ నాయకులను కార్యకర్తలను అందరితో కలిసిమెలిసి ఉంటున్న బోరాంచి శ్రీకాంత్ రెడ్డి కి అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. గత పంచాయతీ ఎన్నికల్లో కూడా పలువురు సర్పంచులను శ్రీకాంత్ రెడ్డి సవాల్‌గా తీసుకొని ముందుండి గెలిపిం చినట్లు తెలుస్తోంది. బోరంచ శ్రీకాంత్‌రెడ్డికి మార్కెట్ కమిటీకి ఆరు కూడా అని ఆయన వ్యవసాయ దారుణతో పాటు రాజకీయంగా కూడా మంచి అనుభవం ఉన్న వ్యక్తి అని పార్టీ ఆలోచించినట్లు తెలుస్తోంది. గతంలో బోరంచు శ్రీకాంత్ రెడ్డి అనేక పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవులను కూడా ఆశించారు అయితే అధిష్ఠానం ఆయనను బుజ్జగిస్తూ వస్తోంది ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఆయన పార్టీ పటిష్టత కోసం అభ్యర్థుల గెలుపు కోసం చేసిన కృషిని కూడా అధిష్ఠానం పరిశీలనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ అదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇదివరకే ఖరారు అయినట్లు సమాచారం. అయితే ఈ పదవిని ప్రకటించడమే ఆలస్యంగా ఉంది.ఈ మాసాంతం వరకు శ్రీకాంత్ రెడ్డి ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్గా ప్రకటించే అవకాశాలు మెండుగా ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.



# అందరి సహకారంతో ఆదిలా బాద్ మున్సిపల్ పీఠం

**భూ కబ్జా కోరు పాయల్ చేతికి చిక్కకుండా కాపాడుకున్నాం**

**బండారి అనూష చైర్ పర్సన్ గా ఎన్నిక కావడం హర్షనీయం**

**ఓట్లేసి గెలిపించిన ప్రజలకు , మద్దతిచ్చివారందరికి ధన్య వాదాలు**

**కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ని యోజకవర్గం ఇన్చార్జి కంది శ్రీ నివాస రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి):** భూ కబ్జాకోరు ఎమ్మెల్యే పా యల్ శంకర్ కబంధ హస్తాల నుండి మున్సిపల్ ను, పట్టణ ప్రజలను కాపాడేందుకు ము న్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠించిందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన క్యాం పు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు.మత విద్వేషాలతో రెచ్చగొట్టి ప్రజల ను భయాందోళనలకు గురిచే సే పార్టీకి మున్సిపల్ పీఠం ద క్క కూడదనే సెక్యులర్ పార్టీ లు , ఇండిపెండెట్ల మద్దతు కూడగట్టామన్నారు. వారి స హకారంతో మున్సిపల్ చైర్ ప ర్సన్ గా బండారి అనూష సతీ ష్ ను ఎన్నుకోవడం ఆనందం గా ఉందన్నారు.ఇందుకు సహ కరించిన బీఆర్ఎస్, బీజేపీ, స్వతంత్ర కౌన్సిలర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఓట్లే సి తమ పార్టీ కౌన్సిలర్లను గెలిపించిన బల్దియా ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. రౌడీ షీటర్ల అండతో అధికారులను ప్రజలను బెదిరించి భూములు లాక్కునే పాయల్ గ్యాంగ్ దుర్మార్గ సంస్కృతికి చరమగీతం పలుకుతామన్నారు. ఆదిలాబాద్ నుండి తరిమి కొట్టేరోజు త్వరలో వస్తుందన్నారు. నూ తనంగా ఎన్నికైన చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ పై తనకు పూర్తి విశ్వాస ముంద న్నారు. ఆదిలాబాద్ ను క్లీన్ అండ్ గ్రీన్ టౌన్ గా అభివృద్ధి చేస్తుందని, దోమలు లేని పట్ట ణంగాతీర్చి దిద్దు తుందన్నా రు. తనకు ఆడబిడ్డలు లేరని అనూషను స్వంత చెల్లిగా భా విస్తున్నానని ఆమె ఎన్నిక కా వడం తనకు ఎంతో ఆనందం గా ఉందన్నారు. ప్రజల ఆశీ ర్వాదంతో అత్యధిక ఓట్లు పొందినట్టు తెలిపారు. గత పార్లమెంట్ ఎన్నికల సమ యం లోనూ కాంగ్రెస్ ఓట్ షేర్ గణనీయంగా పెరిగిందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల స మయానికల్లా కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నియోజకవ ర్గం లో ఇంకా బలమైన శక్తిగా ఎ దుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యక ర్తలను కంటికి రెప్పలా కాపా డుకుంటామన్నారు.పార్టీ కో సం కష్టపడే ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నా రు. మళ్లీ మరోమారు రాష్ట్రం లో రేవంత్ రెడ్డిని సిఎం చేయ డం, అటు కేంద్రంలో రాహుల్ గాంధీని పీఎంగా చూడడం తమ లక్ష్యమన్నారు. ఈ కా ర్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష,ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్ రావు, డీసీసీబీ మాజీ చైర్మన్ అడ్డి భో జా రెడ్డి, కౌన్సిలర్ మంగేష్ , శాంతన్ రావు, రాందాస్ నాక్లే, సుధాకర్ గౌడ్, భూపల్లి శ్రీధర్ , శ్రీలేఖ, రఫీక్, బండారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యలపై శ్రద్ధ చూ పని రాష్ట్ర ప్రభుత్వం

**రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి):** జిల్లాలో రైతులు అప్పుల బా ధలు భరించలేక ఆత్మహత్య లు చేసుకుంటూనే ఉన్నారని వాటిని నివారించడానికి ప్ర భుత్వం ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదని, అసలు వాటి గురించే పట్టించు కోవ డంలేదని రైతు స్వరాజ్య వేది క జిల్లా అధ్యక్షుడు సంగీపు బొర్రన్న ఆరోపించారు. శుక్రవా రం తలమడుగు మండలం లోని రు య్యాడి గ్రామానికి చెందిన బొంకంటి సురేష్ అనే రైతు గత కొన్ని రోజుల క్రితం ఉరి వేసుకొని ఆత్మ హత్య చే సుకున్న కుటుంబాన్ని రైతు ఆత్మహత్యల నివారణ కమి టీ, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న తో పాటు ఆశన్న కలిశారు. ఆత్మ హత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని కలిసి వారి నుం డి సమాచారం తీసుకుంటూ, తాను కౌలుకి తీసుకున్న వ్యవ సాయం చేస్తున్న పంట భూమి లో వేసిన పంటలకు అయినా ఖర్చులకి పంటకి పెట్టిన పెట్టు బడులు, దిగుబడులపై వారి కుటుంబ సభ్యుల ద్వారా స మాచారాన్ని అడిగి నమోదు చేసుకున్నారు. గత సంవత్స రం ఆగస్టు నుండి నవంబర్ వరకు కురిసిన అతి భారీ వ ర్షాలకి పంట ఎదుగకుండా మ రొక పక్క అధిక, అత్యల్ప వ ర్షపాతం నమోదు కావడంతో ఆశించినంత పంట దిగుబడి రాలేదని మనోవేదనకు గురై సాగుచేస్తున్న వ్యవసాయ భూమిలోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. ఈ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిఓ నంబర్ 194 ప్రకారంగా ఆరు లక్షల రూపాయల పరి హారంతో పాటు ఈ కుటుంబా నికి ఆర్థిక భరోసా కల్పించే వి దంగా ప్రయత్నం



చేయవల సిన అవసరం ఉందని అయ న అన్నారు. కుటుంబ యజ మానురాలికి నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, వీరి పిల్లలకు ఉన్నతమైన ఉ చిత విద్య, వైద్యాన్ని అందిం చే విదంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని, గ్రామీణ ప్రాం తాలల్లో వ్యవసాయ శాఖవా రు, రెవెన్యూ సిబ్బంది కలిసి రైతు ఆత్మహత్యలు జరుగ కుండా గ్రామ గ్రామాన అవ గా హనా సదస్సులు నిర్వహించా లని అన్నారు.

# మండలంలో అసాంఘిక కార్య కలాపాలను పూర్తిగా రూపు మాపాలి



వేద మంత్రోచర ణల నడుమ ప్రత్యేకంగా మహిళా కానిస్టేబు ళ్లు జి సుకన్య, పి కృష్ణవేణి, కే సుజాతలతో కలిసి రిబ్బన్ కట్ చేయించి, పూజా కార్యక్ర మాలు నిర్వహించి నూ తన గదిని ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ లో నూతనంగా నిర్మిం చిన ప్రహరీ గోడను పరిశీలిం చారు. పోలీస్ స్టేషన్లలో ఉన్న వాహనాల ప్రస్తుత స్థితి గతు లపై సిబ్బందిని అడిగి తెలు సుకున్నారు. రికార్డుల నవీ కరణ ఎప్పటికప్పుడు జరగా లని తెలిపారు. మహిళల రక్ష ణకై షీ టీం 24 గంటలు అం దుబాటులో ఉంటూ రక్షణ చర్యలను చేపడుతున్నట్టు పేర్కొన్నారు. విపిఓ విధానా న్ని అమలు చేస్తూ గ్రామస్థా యి లో జరిగే ప్రతి అసాంఘిక కార్యకలాపాలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని, సమా చార వ్యవస్థను పటిష్టం చేసు కోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో సిసిటీవీ కెమెరాల ఏర్పాటు దిశగా కృషి చేయా లని తెలిపారు. గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్య లు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా మండల పరిధిలో గంజాయి లేకుండా గంజాయి రహిత జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలని అదేవిధంగా గు డుంబా లేకుండా, ప్రభుత్వ రాహితీ బియ్యం అక్రమంగా తరలకుండా, పశువుల రవా ణా జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపా రు. జిల్లాలో మహిళలు, చి న్నారుల భద్రతకై షీ టీం ఆధ్వ ర్యంలో పోలీసు అక్క కార్యక్ర మం నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వ హించాలని సూచించారు. పెండింగ్ కేసులు పూర్తి చేసి చార్జిషీట్‌లు దాఖలు చేయా లని తెలిపారు. ముఖ్యంగా సిబ్బంది విధులను క్రమశిక్షణ సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఎలాంటి నిర్ల క్ష్యం వహించకూడదని తెలి పారు. ముఖ్యంగా ఆర్థిక నేల లను అరికట్టడానికి రాత్రి సమ యాలలో గస్తీ నిర్వహిస్తూ నే రాలను అరికట్టాలని తెలిపా రు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవం గా వ్యవహరిస్తూ వారి సమ స్యలను త్వరితగతిన పరిష్క రించి పోలీసుల పట్ల నమ్మకం పెంపొందించే విధంగా విదుల నిర్వహణ చేపట్టాలని తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఆదిలా బాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సిఐ కె ఫణిదర్, రూ రల్ ఎస్ఐ వి విష్ణువర్ధన్, ఎస్ ఐలు ఈశ్వర్ మరియు గంగా ప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## బోరంచు శ్రీకాంత్ రెడ్డినిమర్యా ద పూర్వకంగా కలిసిన మున్సి పల్ చైర్ పర్సన్ దంపతులు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి):** ఇటీవల నూతనంగా ఎన్నికైన ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీ ష్ దంపతులు శు క్రవారం తె లంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డిని మావలలోని ఆయన స్వగృహంలో మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డిని శా లువాతో సన్మానించి ధన్య వాదాలు తెలిపారు. ఈ సం దర్భంగా శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి చైర్మన్ దంపతులను శాలు వాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నా యకులు విజయ దామోదర్ రెడ్డి, మావల సర్పంచ్ ధర్మపు రి చంద్రశేఖర్, అట్ల గోవర్ధన్ రె డ్డి, రేండ్ల రాజన్న, రావుల ప్రవీ ణ్, మోసిన్ , దోసలి సంతోష్, ఆరె గంగన్న, కొత్తపల్లి అడె ల్లు, గంగన్న తదితరులు పా ల్గొన్నారు.

## వి టి జి సెట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20, (ప్రజా జ్యోతి):** వీటి జి సెట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సాంఘిక సం క్షేమ గురుకుల పాఠశాల, కళా శాలల సంస్థ ఆదిలాబాద్ డిసిఓ లలిత కుమారి తెలిపా రు. ఈనెల 22 న రాష్ట్ర వ్యా ప్తంగా నిర్వహించనున్న తెలం గాణ గురుకులాల ప్రవేశ పరీ క్షను సద్వినియోగం చేసుకోవా లని అదిలాబాద్ జిల్లా గురు కులాల సమన్వయ అధికారి ణి ఎమ్. లలిత కుమారి శుక్ర వారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఉమ్మడి గురుకులా లకు రాష్ట్రవ్యాప్తంగా ఐదవ తరగతి ఉమ్మడి పరీక్ష, 6, 7, 8, 9 తరగతులలో మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్షను ఈనెల 22 న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపా రు. అదిలాబాద్ జిల్లాలో మొ త్తం 13 పరీక్ష కేంద్రాలు ఉన్నా యనీ మొత్తం 4820 మంది బాలబాలికలు ఈ పరీక్ష లకు హాజరవుతున్నారని తెలిపా రు. ఆదిలాబాద్ జిల్లాలోని ప రీక్ష కేంద్రాలైన తెలంగాణ సాం ఘిక సంక్షేమ గురుకుల పాఠ శాల/ కళాశాల, సిఓఈ (బాలి కలు) అదిలాబాద్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల బోథ్ (బా లికలు), సాంఘీక సంక్షేమ గు రుకుల పాఠశాల ఇచ్చోడ (బా లురు), సాంఘీక సంక్షేమ డిగ్రీ కళాశాల ఆదిలాబాద్ (మహి ళలు) ట్రైబల్ వెల్ఫేర్ గురుకు ల పాఠశాల బాలురు ఆదిలా బాద్, బాలికలు ఇచ్చోడ, బా లురు ఇచ్చోడ, లాల్ టేకిడి ఉట్నూర్, ఏకలవ్య మోడల్ స్కూల్స్ నార్నూర్, ఉట్నూర్, ఇంద్రవెల్లి లలో , మహాత్మ జ్యో తిబాపూలే కళాశాల ఆదిలా బాద్ బాలికలు, జైనథ్ బాలు రులో ప్రవేశ పరీక్షలు నిర్వ హించ బడతాయని, దరఖా స్తు చేసుకున్న విద్యార్థినీ వి ద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని, ఎం. లలిత కుమారి సూచిం చారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 10.00 గంటల్లోపు చేరుకోవాలని వి వరించారు. పరీక్ష కేంద్రానికి వ చ్చేటప్పుడు, అభ్యర్థులుతమ వెంట, ప్రవేశ పరీక్ష హాల్ టికె ట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో, బ్లూ/బ్లాక్ బాయి ల్ పాయింట్ పెన్, పరీక్ష ప్యా డ్, వాటర్ బాటిల్ తప్పని సరిగా తీసుకురావాలని డిసి ఓ సూచించారు. ఎలెక్ట్రానిక్ వస్తువులు, డిజిటల్ వాచీలు వంటివి అభ్యర్థుల వెంట అ నుమతించబడవని గుర్తుంచు కోవాలనీ.. ఆమె తెలిపారు.